సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
9705347494
నంబర్‌ను సంప్రదించండి

ఇంటి ముంగిటకే సంక్షేమ పాలన



ఆనందపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

- చంద్రబాబు అబద్ధాలు నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- మధురవాడలో చీరలు పంపిణీ



స్వతంత్రనగర్‌లో పేదలకు చీరలు పంచుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు

మధురవాడ: కుల, మత, రాజకీయాలు, ప్రాంతాలకు అతీతంగా నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్ పాలన నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మధురవాడ స్వతంత్ర నగర్‌లో జీవీఎంసీ 5, 6, 7 వార్డుల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, పేదలకు చీరలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమానంగా లబ్ధి చేకూరుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో మళ్లీ చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేయడానికి అబద్ధాలు చెబుతున్నాడని, ఆ మాయ మాటలు విని ఎవ్వరూ మోసపోవద్దని ముత్తంశెట్టి పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నప్పుడే నిరుద్యోగ భృతి ఇవ్వలేకపోయాడని, బాబు పాలనలో కుమారుడు లోకేష్‌కే ఉద్యోగం వచ్చింది తప్పా ఎవ్వరికీ జాబు రాలేదని విమర్శించారు. సినిమాలు వేరు రాజకీయాలు వేరని చెప్పారు. సంక్షేమ పాలన, సచివాలయ వ్యవస్థ, అవినీతి లేని పాలన కొనసాగాలంటే మళ్లీ జగన్‌నే ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 5, 7 వార్డుల అధ్యక్షులు పోతిన హనుమంతురావు, పోతిన శ్రీనివాసరావు, కల్చరల్ వింగ్ రీజినల్ కో ఆర్డినేటర్ వంకాయల మారుతీప్రసాద్, సింహాచలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుడు పీకేఎం పాత్రుడు, రైల్వే బోర్డు సభ్యుడు నూకవరపు బాబ్జి, నాయకులు కుడితి రామారావు, చేకూరి రజని, తమ్మినేని వరలక్ష్మి, శ్రీదేవి, బంగారు ప్రకాశ్, బెల్లాపు పాపారావు, పసుపులేటి గోపి, గణేష్, కాశ్మీర్ అప్పారావు, పెంట్ర అప్పన్న, లింగేశ్వరరావు పాల్గొన్నారు.

నాలుగేళ్ల పాలనతో నవశకానికి నాంది

ఆనందపురం : పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందించారని జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఆనందపురం జంక్షన్‌లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం ఆధ్వర్యంలో విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరాడ వెంకటరావు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల పేదలందరికీ న్యాయం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డినే మరలా ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని చెప్పారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సహకార సంఘం అధ్యక్షుడు పాండ్రంకి అప్పారావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు గండ్రెడ్డి శ్రీనివాస్, కలిమి గంగరాజు, కోరాడ అప్పలస్వామి నాయుడు, కోరాడ అచ్చుత రాంబాబు, పిన్నింటి వెంకటరమణ, కోరాడ ముసిలినాయుడు, బలిరెడ్డి మహేష్, రౌతు వెంకటరావు, కోరాడ వెంకటరమణా రావు, కాకర వెంకటరమణ, పడాల రాము, షిణగం రాంబాబు, ఇల్లాపు వెంకటరావు, గుండు నానాజీ, నాగోతు మహేష్, వెంకటఅప్పారావు, కోండ్రోతు అప్పలనారాయణ పాల్గొన్నారు.



తగరపువలస అంబేద్కర్ కూడలిలో నాయకులతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఉత్సాహంగా విజయోత్సవ ర్యాలీ

తగరపువలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంగళవారం ఆనందపురం కూడలి నుంచి తగరపువలస వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ కూడలి వద్ద అంబేడ్కరు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యుడు కాకర్లపూడి శ్రీకాంత్, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, జీవీఎంసీ 1, 2 వార్డుల అధ్యక్షులు జగుపల్లి ప్రసాద్, చిల్ల భాస్కరరెడ్డి, బింగి హరికిరణ్‌రెడ్డి, చిప్పాడ వెంకటేష్, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సీనియర్ నాయకులు కొయ్య రమేష్‌రెడ్డి, ఇల్లపు వెంకటరావు, కోరాడ అప్పలస్వామినాయుడు, తెడ్లాపు అప్పలరాజు, బొట్ట రామకృష్ణ, పాండ్రంగి శ్రీను, నీలాపు రామిరెడ్డి, కోరాడ ముసిలినాయుడు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఒకటో వార్డు నాయకులు

సంక్షేమ సారథికి శుభాకాంక్షలు

తగరపువలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్ల ప్రజారంజక పాలనకు గుర్తుగా మంగళవారం జీవీఎంసీ ఒకటో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జగుపల్లి ప్రసాద్, ఉప్పాడ నాగేశ్వరరావు, కొప్పల రమేష్, పందిరి విజయ్, అక్కరమాని చినబాబు, నీలాపు రామిరెడ్డి, వెంపాడ వెంకటరమణ, కంఠిమహంతి మహేష్, కొప్పల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం తగదు



ఎండాడలో పరిశీలిస్తున్న సాయికాంత్ వర్మ

కొమ్మాది: నగరంలో పారిశుద్ధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం వహించకుండా ప్రధాన రహదారులతో పాటు వీధి రహదారులను శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అన్నారు. మంగళవారం ఆయన క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా నగర పరిధిలో గల ఎండాడ నుంచి రుషికొండ జంక్షన్ వరకు పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుషికొండ నుంచి ఎండాడ వరకు పారిశుద్ధ్యం పూర్తి స్థాయిలో నిర్వహించడం లేదని, ప్రధాన రహదారుల వద్ద చెత్త అధికంగా కనిపిస్తుందని, వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఎండాడలో ఉన్న ప్రజా మరుగుదొడ్లు పరిశీలించి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ఎండాడ చెరువు చుట్టూ ప్రహరీ నిర్మించాలని, లైట్లు పునరుద్ధరించాలని, చెరువుకు ఆనుకుని వున్న ఆక్రమణలు తొలగించాలని స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. 8వ వార్డులో పారిశుధ్య నిర్వహణపై అసహనం వ్యక్తం చేశారు.

విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

తగరపువలస: చిట్టివలస పట్టణ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈఈ బొట్ట రవి తెలిపారు. వలందపేట ఫీడర్ పరిధిలో మరమ్మతులు కారణంగా సంగివలస, వలందపేట, ఇడదాసరిపేట, చిల్లపేట, జీరుపేట, బొగ్గులరోడ్డు, సుఖీభవ కాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

భీమిలి మండలం బోడమెట్టపాలెం, అన్నవరం ఫీడర్ల పరిధిలో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈఈ జాగరపు రాము తెలిపారు. అన్నవరం, బోడమెట్టపాలెం, పాతపాలెం, జీరుపాలెం, పెదనాగమయ్యపాలెం, చినసాగమయ్యపాలెం, కొసనవానిపాలెం, ఆశిపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

క్లుప్తంగా

ఘనంగా జట్లమ్మ ఉత్సవం

పద్మనాభం: మండలంలోని పాండ్రంగిలో కుమ్మరి వీధి ప్రజలు జట్లమ్మ పండగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. పాండ్రంగి పీఏసీఎస్ అధ్యక్షుడు అముజూరి అప్పారావు, సర్పంచ్ పల్లి ఝాన్సీ, పల్లి మహేష్, పిన్నింటి రమణ, పాట్నూరు అప్పలరాజు, తాటిపూడి కృష్ణ, కొత్తూరు వీర్రాజు, నాగవరపు కృష్ణ అమ్మవారిని దర్శించుకున్నారు.

మానవ హక్కుల మండలిలో సుధాకర్‌కు స్థానం



భాగం సుధాకర్

తగరపువలస: అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా మండలి విజిలెన్స్ కమిటీ జాతీయ కార్యదర్శిగా భీమిలి మండలం తాటితూరుకు చెందిన భాగం సుధాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని మండలి వ్యవస్థాపక చైర్మన్ బి.అనూషా రాథోడ్ జారీ చేశారు. సుధాకర్ గతంలో మానవ హక్కుల మండలిలో యాంటీ కరప్షన్ ఎవేర్‌నెస్ జాతీయ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు.

భక్తులకు అన్నప్రసాదం పంపిణీ



అన్నప్రసాదం అందిస్తున్న నిర్వాహకులు

భీమునిపట్నం: భీమిలి గ్రామదేవత నూకాలమ్మ ఆలయం వద్ద భక్తులకు మంగళవారం అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ ఆలయ ప్రధాన పూజారి చౌదరి సత్యారావు ఇటీవల మరణించారు. ఆయన జ్ఞాపకార్థం కుమారులు చౌదరి సత్యరాజు, చౌదరి నూక వెంకటేష్ అన్నదానం ఏర్పాటు చేశారు. ఇకపై ప్రతీ మంగళవారం వంద మంది భక్తులకు అన్నప్రసాదం అందిస్తామని పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ కన్వీనర్ మైలిపల్లి షణ్ముఖరావు, అల్లిపిల్లి నర్సింగరావు, గంటా నూకరాజు, కాసరపు చిన ఎల్లాజీ, మైలిపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

కల్యాణమస్తు డబ్బులు అందజేత



నగదు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పద్మనాభం: మండలంలోని బాందేవుపురం సచివాలయంలో కల్యాణమస్తు పథకం కింద ఇద్దరికి రూ.2 లక్షలు వైఎస్సార్ సీపీ నాయకులు వాజగాని పైడినాయుడు, సుంకర పైడినాయుడు, బోని సన్యాసినాయుడు మంగళవారం అందజేశారు. దెందేటి గుణలత, బాందేవుపురం కృష్ణవేణిలకు కల్యాణ మస్తు పథకం కింద నగదు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నివాసాల మధ్య పొగ



శ్రీబాసర లే అవుట్‌లో తగులబెట్టిన కలప

తగరపువలస: స్థానిక జాతీయ రహదారి వెనుక శ్రీబాసర లే అవుట్‌లో మంగళవారం మిట్ట మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు నివాసాల మధ్య నిల్వ చేసిన కలపకు నిప్పు అంటించారు. ఒకవైపు బాలాజీనగర్ గ్రామం, మరొక వైపు లే అవుట్‌లో అపార్ట్‌మెంట్లు ఉండగా వాటితో పోటీపడుతూ మంటలు ఆకాశానికి ఎగిశాయి. బాలాజీనగర్ వాసులు అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించుకునే సమయంలో ప్రమాదం జరిగిందేమోనని భావించారు. దూరప్రాంతంలో ఉన్న వారు ఈ మంటలను చూసి ఏదో అపార్ట్‌మెంట్ తగలబడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాగ కమ్మేయడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

పారిశుధ్య కార్మికుల శ్రేయస్సే ముఖ్యం



పారిశుధ్య కార్మికులకు టోపీలు అందజేస్తున్న మేయర్ గొలగాని హరివెంకట కుమారి

కొమ్మాది: పారిశుధ్య కార్మికుల శ్రేయస్సే ముఖ్యమని మేయర్ హరి వెంకట కుమారి అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్ వార్డు కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు టోపీలు మంగళవారం పంపిణీ చేశారు. ఎండలు అధికంగా ఉన్నందున పారిశుధ్య కార్మికులు విధుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు గుర్తించి కమిషనర్ సాయి కాంత్ వర్మ ఆలోచనల మేరకు ఇప్పటి వరకు 8,200 టోపీలు సమకూర్చి అందించామని తెలిపారు.

అనంతరం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ట్రిబుల్ ఆర్ రెడ్యూస్ రియూజ్ రీసైకిల్ సెంటర్‌ను ఆమె పరిశీలించారు. నగర పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ తాము వాడిన ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పాడైన దుస్తులు సెంటర్‌కు అందిస్తే రీసైక్లింగ్ చేస్తారన్నారు. అదేవిధంగా పాలిథిన్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ వి.సన్యాసిరావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, స్థానిక నాయకులు లొడగల రామ్మోహన్, ఉప్పులూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన భక్తిరంజని



దుర్గాలమ్మ ఆలయంలో భక్తిరంజని నిర్వహిస్తున్న టీటీడీ బృందం

మధురవాడ: చంద్రంపాలెం జాతర గట్టు దుర్గాలమ్మ ఆలయంలో టీటీడీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన భక్తిరంజని అలరించింది. ఆలయ క్షేత్ర పాలకుడు పంచముఖ ఆంజనేయ స్వామికి ఉదయం పంచామృత, సుగంధ జలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం సింధూరార్చన, నాగవల్లీ దళార్చన, ప్రత్యేక పూజలు అర్చకులు హరిస్వామి, హరిచరణ్ జరిపించారు. ఆలయంలో టీటీడీకి చెందిన కె.రామకృష్ణ బృందం భగవద్గీత, భక్తి సంగీత కచేరీ, హనుమాన్ చాలీసా నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, పోతిన పైడిరాజు, బంక వాసు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం



అనంతవరంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు

పద్మనాభం: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయాలతో సాధ్యమైందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అనంతవరం, గొల్లలపాలెం గ్రామాల్లో రెండో రోజైన మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే సేవలందిస్తున్నట్టు తెలిపారు. ఈ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా చేయాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. అనంతరం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లైన సందర్భంగా అనంతవరంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్, తహసీల్దార్ టి.శ్రీవల్లీ, వైఎస్సార్ సీపీ నాయకులు గొర్రిపాటి పెద ఎర్రినాయుడు, గేదెల చంద్రరావు, రొంగలి రవి, బుగత సత్యనారాయణ, జి.వి.కె.కె.వర్మ, గొర్లె బంగారునాయుడు, దల్లి గోవింద, బోని సన్యాసినాయుడు, కోన వెంకట బాల సింహాచలం, తాలాడ పద్మనాభం, గాడు అప్పలరాజు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

పద్మనాభం: పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని బీజేపీ వైద్య విభాగం రాష్ట్ర కన్వీనర్ రూపాకుల రవికుమార్ కోరారు. పద్మనాభంలో మంగళవారం బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఉప్పాడ అప్పారావు, పి.కృష్ణారావు, పి.వి.వి.ప్రసాదరావు పాల్గొన్నారు.

ముగిసిన మరిడమ్మ ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో మరిడమ్మవారు

భీమునిపట్నం: భీమిలిలోని యాదవుల ఆరాధ్య దైవం మరిడమ్మ ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. అమ్మవారిని నేలవేషాలు, మేళతాళాలతో బాణాసంచా కాలుస్తుండగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

క్షయ రోగులకు మందుల కిట్ల పంపిణీ



మధురవాడ పీహెచ్‌సీలో రోగులకు కిట్లు అందజేస్తున్న వైద్యులు

మధురవాడ: మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల టీబీ రోగులకు అరబిందో కంపెనీ సమకూర్చిన మందులు, ఇతర సరకులతో కూడిన కిట్లను వైద్యాధికారి స్రవంతి మంగళవారం అందజేశారు. ఆస్పత్రి పరిధిలో ఉన్న 35 మంది రోగులకు ఆరు నెలలకు సరిపడా మందులు, పౌష్టికాహారం తదితర వస్తువులతో కూడిన కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మణి, టీబీ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం, గోపి తదితరులు పాల్గొన్నారు.

కనువిందు చేస్తున్న అగ్నిపూలు



రాయప్పాలెం వద్ద రహదారి పక్కన అగ్నిపూల చెట్టు

తగరపువలస: నడినెత్తిన నిప్పుల కుంపటి మాదిరిగా సూరీడు మండిపడుతుంటే భీమిలి రోడ్డులో రాకపోకలు సాగించేవారికి మార్గమధ్యలో రాయప్పాలెం వద్ద అగ్నిపూల చెట్లు కనువిందు చేస్తున్నాయి. నీడ కోసం ఈ చెట్ల కింద ఆగి నిండుగా ఎర్రటి పూలతో కనిపిస్తున్న అందాలకు మురిసిపోతున్నారు. ఆ చెట్ల పూలతో సెల్ఫీలు దిగుతున్నారు.

కార్మికులను సంఘటిత పరచడమే లక్ష్యం



కొమ్మాది రిక్షా కాలనీలో సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

మధురవాడ: కార్మిక వర్గాన్ని సంఘటిత పరచడమే సీఐటీయూ ప్రధాన అజెండా అని ఆ యూనియన్ మధురవాడ జోన్ ఉపాధ్యక్షుడు డి.అప్పలరాజు అన్నారు. సిటు 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం కొమ్మాది రిక్షా కాలనీలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు జి.కిరణ్ ఎర్రజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిటు ఐక్యతా నినాదంతో ఏర్పడిందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు హక్కులు లేకుండా చేస్తోందని, సంపద సృష్టించే కష్ట జీవుల శ్రమకు తగ్గ ప్రతిఫలం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సీహెచ్ శేషు బాబు, పి.రమేష్, ఎస్.రాములప్పడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌జీకే కాలనీలో మురుగు తొలగింపు



మారికవలస ఆర్‌జీకే కాలనీలో బ్లాకుల మధ్య శుభ్రం చేయిస్తున్న నాయకులు

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు మారికవలస ఆర్‌జీకే కాలనీలో బ్లాకుల మధ్య పేరుకుపోయిన మురుగు, చెత్త తొలగింపు పనులు సచివాయ సిబ్బంది, వలంటీర్ల ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. కాలనీలో 86 నుంచి 95 వరకు గల బ్లాకుల మధ్య చేపట్టిన పారిశుధ్య పనులను మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు, వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం పర్యవేక్షించారు. ఈ కాలనీలో 91, 92 తదితర బ్లాకుల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన భరించలేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మ్యాన్ హోల్స్ కూడా నిండిపోయి వ్యర్థాలు పొంగిపోవడంతో అనారోగ్య సమస్యలు తలెత్తాయని వాపోయారు. స్థానికుల అవస్థలుపై సాక్షి పత్రికలో సోమవారం 'ఆర్‌జీకే కాలనీ నివాసాల మధ్య దుర్వాసన' శీర్షికతో వార్త ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీనికి జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు స్పందించి శానిటేషన్ సిబ్బంది, మిషన్ల సహాయంతో పనులు చేయించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీఎస్‌రెడ్డి, నాయకులు రిషీకేష్, కల్లేపల్లి శంకరరావు, వారణాసి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



అవినాష్ మృతదేహం

ఆరిలోవ: ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఆరిలోవ ఎస్‌ఐ అప్పారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దుర్గాబజార్ దరి శివశంకర్‌నగర్‌కు చెందిన కె.అవినాష్(19) ఏడో తరగతి వరకు చదువుకున్నాడు. ఏ పనీ చేయకుండా ఖాళీగా ఉండేవాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అవినాష్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు. కుమారుడి మృతితో అవినాష్ తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు. తండ్రి ప్రకాష్ మార్బుల్ పలకలు అమర్చే పని చేస్తుంటాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అవినాష్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, దానిపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
భీమిలి
9666125299, 9912440606

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమిలి
9912220753
Office mail : sakshiadvtvsp@gmail.com